ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-చేబ్రోలు : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అంబటి మురళీకృష్ణ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండాలని ఆలోచనతో బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఆదివారం శేకూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. శేకూరు, శలపాడు, వీర నాయకు నిపాలెం గ్రామాలకు చెందిన వారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య శిబిరాన్ని ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కన్నా స్కూల్‌లో దసరా వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక ఆర్టీసీ కాలనీ కన్నా పాఠశాలలో ముందస్తు దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పది అవతారాల వేషధారణలతో విద్యార్థినిలు చేసిన 'మహిషాసుర మర్దిని' నృత్య గీతం విద్యార్థులను, తల్లిదండ్రులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పండుగలు పెనవేసుకుపోయాయని చెప్పారు. చెడుపై విజయాన్ని సాధించటం దశావతారాల ద్వారా ఆదిశక్తి జగన్మాత శక్తి స్వరూపిణిగా వివిధ అలంకరణల ద్వారా సమాజానికి మంచి సందేశాలను అందిస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-పెదకాకాని : యాగంటి అపార్ట్‌మెంట్ వెనుక వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ భవానీ ఆలయంలో ఈ నెల 15వ తేది నుంచి శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయని ఆలయ నిర్మాణ అభివృద్ధి కమిటీ కేతినేని అగస్టీన్ తెలియజేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు అనుగుణంగా ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఈ నెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు వివిధ అలంకారములలో అమ్మ వారు దర్శనమిస్తారని, విజయ దశమి రోజున జమ్మి చెట్టుకు ఆయుధ పూజ జరుగుతుందని, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అమ్మ వారికి కుంకుమ పూజా కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. భక్తులు అమ్మ వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని, అమ్మ వారి కృపాకటాక్షాలు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేతినేని వరప్రసాద్, తోట వసంతరావు, శ్రీను, మల్లెల విజయ్, దేవరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు కబ్జా చేస్తుంటే ఏం చేస్తున్నారు...

విశాలాంధ్ర-తాడికొండ : గ్రామంలో కొండ పోరంబోకు స్థలంలో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు స్థలాలను కబ్జా చేసి షెడ్డును నిర్మిస్తుంటే మీరు ఏం చేస్తున్నారని వార్డు మెంబర్లు పంచాయతీ సర్పంచ్ తోకల సరోజిని, కార్యదర్శి పి.శ్రీనివాస్ రెడ్డిని నిలదీశారు. వివరాల ప్రకారం తాడికొండ కొండ ప్రక్కన ఆరు సెంట్లు భూమి ఖాళీ స్థలం ఉంది. కొండ ప్రాంతం కావటంతో గత కొద్ది మాసాల క్రితం ప్రొక్లెయిన్‌తో భూమిని చదును చేసి ఆక్రమించారు. ఆనక స్థలంలో షెడ్డు సైతం ఏర్పాటు చేశారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్థల ఆక్రమణపై వార్డు మెంబర్లు ఉండవల్లి నరసింహారావు, జగదీష్ అధికారుల తీరును తప్పుబట్టారు. గ్రామంలో చాలా మంది పేదలు ఉన్నారని, వారికి సెంటు స్థలం దొరకటం లేదని బయట వ్యక్తులు వచ్చి ఆరు సెంట్లు స్థలం ఆక్రమించుకొని షెడ్డు నిర్మిస్తే మీరు ఏమి చేస్తున్నారని నిలదీశారు. విచారించి వారిపై తగిన చర్య తీసుకుంటామని కార్యదర్శి హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

ఆరోగ్య సురక్ష వినియోగించుకోండి

విశాలాంధ్ర-తుళ్లూరు : ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వైసీపీ తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఫ్యామిలీ డాక్టర్లను నియమించటం జరిగిందన్నారు. ఇంటింటికి తిరిగి వారు వైద్య సహాయం అందిస్తున్నారని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. 105 రకాల రోగాలకు ఏడు రకాల పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను పంపిణీ చేయటం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు, వలంటీర్లు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వివా, వీవీఐటీకి ఇండియన్ నావి కారు యాత్ర

విశాలాంధ్ర-గుంటూరు : నావికాదళ దినోత్సవం పురస్కరించుకుని తూర్పు నావికాదళం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కారు ర్యాలీ 'ది ఈస్టర్న్ యార్క్' వివా, వీవీఐటీ సంస్థల వద్దకు చేరుకుంది. విశాఖపట్నం నుంచి కన్యాకుమారి వరకు 16 మంది నావికాదళ సభ్యులతో సాగుతున్న ఈ ర్యాలీ బృందాన్ని వివా, వీవీఐటీ సంస్థల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ స్వాగతం పలికారు. లెఫ్టినెంట్ కమాండర్ దీపక్ యాదవ్ నేతృత్వంలోని నావికాదళ బృందం విద్యార్థులకు భారత నావికాదళం విశిష్టత, ఉద్యోగ అవకాశాలను వివరించింది. భారత నావికాదళం 7500 కిలోమీటర్ల తీర ప్రాంత పరిధిలో పర్యవేక్షణ నిర్వహిస్తుందని, దేశ వాణిజ్యరంగంలో 70 శాతం వాటి కలిగిన జలరవాణాకు భారత నావి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. దేశ రక్షణతో పాటు మాదకద్రవ్యాలు, అక్రమ ఆయుధాల రవాణా నియంత్రణలో భారతనావి ముఖ్యభూమిక పోషిస్తుందని తెలిపారు. సాంకేతిక రంగంలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యా, ఉపాధి కల్పనను భారత నావికాదళం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీ ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జున రెడ్డి, వివా డైరెక్టర్ ఎల్‌టీ కమాండర్ కె.శ్రీనివాసరావు, వివా ప్రిన్సిపాల్ సీహెచ్ సరళా, ఎన్‌సీసీ ఆఫీసర్ సయ్యద్ బీబన్ బాషా, డాక్టర్ ఎ.శ్రీవాణి పాల్గొన్నారు.

తెనాలిలో ఫ్రైడే డ్రై డే

విశాలాంధ్ర, తెనాలి : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వలన దోమల అభివృద్ధిని నివారించవచ్చని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డా.కారుమూరు హెలెన్ నిర్మల అన్నారు. ముత్తింశెట్టిపాలెంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నీటి నిల్వలు ఉండటం వలన దోమల లార్వాలు అభివృద్ధి చెందుతాయని, దోమలు ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులని, దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. ఇంటింటికి తిరిగి దోమల నివారణ చర్యల కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దీపాల శ్రీనివాసరావు, లక్ష్మీప్రసన్న, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

షాక్ కొడుతున్న విద్యుత్ బిల్లులు: జంగాల

విశాలాంధ్ర-తుళ్ళూరు : విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు షాక్ కొడుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. తుళ్లూరులో పెరిగిన కరెంట్ చార్జీలను తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి సందర్భంలోనూ తనది పేదల ప్రభుత్వమని చెబుతూ పేదలపై వల్లమాలిన దొంగ ప్రేమను చూపిస్తూ కరెంటు చార్జీలను విపరీతంగా పెంచుతున్నారని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డివిరుస్తున్నాయని మండిపడ్డారు. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారన్నారు. విద్యుత్ వాడకం పెరగకపోయినా ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు కరెంట్ షాక్ ఇస్తున్నాయని అన్నారు. గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి రూ.1400 కోట్ల భారం మోపిందని, శ్లాబులు మార్చేశారన్నారు. ప్రజల కళ్ళు కప్పి గత 10 ఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ.6 వేల కోట్ల భారం వేశారన్నారు. గత నాలుగేళ్లలో రూ.25 వేల కోట్ల విద్యుత్ భారాలను ప్రజల నెత్తిన మోపారన్నారు. ఈ నెల బిల్లులో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్ 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్‌కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటుకు యూనిట్‌కు 40 పైసలు కలిపి మొత్తం యూనిట్‌కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన గుదిబండ మోపారన్నారు. రెండు, మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.20లకు కొంటున్నారన్నారు. గతంలో రెండేళ్ళకో, మూడేళ్లకో కరెంట్ చార్జీలు పెంచేవారని, మోదీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిన జగన్ ప్రభుత్వం ఇక ప్రతి నెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు కూడా పెంచడానికి ఆదేశాలు ఇచ్చారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, నియోజకవర్గ కార్యదర్శి జీవీ రాజు, నాగుల్ మీరా, సత్యానందం, దేవుని దయ, రత్నరాజు, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు మరింత మెరుగ్గా పరిష్కరించేందుకే..

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను మరింత మెరుగ్గా పరిష్కరించేందుకు వీలుగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారని కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరిలోని రాయల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిప్యూటీ కలెక్టర్(ట్రైనీ) కె.స్వాతి, ఎంటీఎంసీ కమిషనర్ శారదా దేవిలతో కలసి పాల్గొన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మండల ప్రజలు 60 దరఖాస్తులను అందించారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని, వాటిని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సహేతుకంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి మండల కేంద్రంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులందరు కూడా ప్రతి బుధవారం, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతున్నందున వారంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని మండల, మున్సిపల్ స్థాయిలలో, ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారని అన్నారు. వచ్చిన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కలక్టరేట్‌లో కంట్రోల్ వింగ్, ఆడిట్ వింగ్ ఏర్పాటు చేశారన్నారు. సమస్యల పరిష్కారంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వేణు గోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ ఏడీ రవీంద్ర బాబు, పంచాయితీ రాజ్ ఎస్ఈ సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బ్రహ్మయ్య, డీపీఓ కేశవ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ శాఖ డీడీ మధుసూధన రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ బాబు, డీటీసీ షేక్ ఖరీమ్, పశు సంవర్ధక శాఖ జేడీ వెంకటే శ్వర్లు, ఐసీడీఎస్ పీడీ ఎం.ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మీ, చేనేత జౌళి శాఖ ఏడీ వనజ, సమగ్ర శిక్ష ఏపీఎం విజయలక్ష్మీ, డీఈఓ శైలజ, తహశీల్దార్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నేడు ప్రజా బ్యాలెట్

విశాలాంధ్ర-మంగళ గిరి : వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారాలు వేస్తున్న విధానాలను నిరసిస్తూ శనివారం ఉదయం 10 గంటలకు మంగళగిరి మిద్ది సెంటర్‌లో ప్రజా బ్యాలెట్ నిర్వహించాలని శుక్రవారం మంగళగిరి సీపీఎం కార్యాలయంలో జరిగిన సీపీఐ, సీపీఐఎంఎల్ సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల చట్టం పేరుతో విద్యుత్ భారాలను ప్రజలపై మోపడానికి నిర్ణయించిందని వామపక్షాల నాయకులు విమర్శించారు. దీనిని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తూ అమలు చేస్తుందని విమర్శించారు. ఈ నెల 19 తేదీన విద్యుత్ చార్జీల పెంపుపై మంగళగిరి సబ్‌స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నితిరుపతయ్య, నందం బ్రహ్మేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, జాలాది జాన్ బాబు, సీపీఐఎంఎల్ నాయకులు కె.కోటేశ్వరరావు, బుర్ల శ్రీనివాసరావు, సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్యా, సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, ఎం.బాలాజీ, ఎస్.గణేష్ పాల్గొన్నారు.

'ఉక్కు సత్యాగ్రహం' సినిమా లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విశాఖ ఉక్కు తెలుగు వారి ఆత్మగౌరవం అనే నినాదంతో తెరకెక్కించిన చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం' అని ఆ చిత్ర కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాణం, దర్శకుడు సత్యారెడ్డి అన్నారు. శుక్రవారం గుంటూరులోని ఓ హోటల్‌లో 'ఉక్కు సత్యాగ్రహం' సినిమా లోగోను గాయకుడు రమణతో కలిసి దర్శకుడు సత్యారెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ చిన్నతనం నుంచి అభ్యుదయ భావాలు గల సత్యారెడ్డి 'ఉక్కు సత్యాగ్రహం' సినిమాను తెరకెక్కించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్ తరాలు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను గుర్తుంచుకునే విధంగా ఈ సినిమాను తీసినట్టు తెలిపారు. ఈ సినిమా చూసిన తరువాత విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విధానాన్ని అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగిస్తారని పేర్కొన్నారు. అనంతరం సత్యారెడ్డి మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ నటించిన ఆఖరి చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం' అన్నారు. విశాఖ ఉక్కు తెలుగు వారి ఆత్మగౌరవం అనే నినాదంతో తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్‌లో విడుదలకు సిద్ధంగా ఉందన్నారు. ఈ సినిమాను విజయవంతం చేయాలని కోరారు. తెలుగు జాతికి జీవనాడి అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా దోహదపడుతుందని సత్యారెడ్డి స్పష్టంచేశారు. అన్ని భాషలలో విడుదలకు సిద్ధంగా ఉందని తెలిపారు.

ఘనంగా దసరా సంబరాలు

విశాలాంధ్ర-తెనాలి : బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో శుక్రవారం ఉదయం ముందస్తు దసరా వేడుకలను ఘనంగా జరిపారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కాంత్ వి దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. గీతాకాంత్ పర్యవేక్షణలో జరిగిన ఈ సంబరా లలో దుర్గామాతను చక్కగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నేపథ్యంలో మురళీ కాంత్ మాట్లాడుతూ తెలుగువారి పండుగలలో దసరా పండుగ చాలా విశిష్ఠమైందని, విజయానికి చిహ్నంగా జరుపుకునే ఈ దసరా పండుగ అందరికీ విజయాన్ని చేకూర్చాలని ఆకాంక్షించారు. గీతాకాంత్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ అందరూ భక్తి శ్రద్ధలతో నడుచుకోవాలని సూచించారు. చిన్నారులతో పాటు ఉపాధ్యా యులు సైతం ఆధ్యాత్మిక పాటలకు కోలాటం వంటి సంప్రదాయ నృత్యాలు చేస్తూ వేడుకలకు మరింత వన్నె తెచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు

విశాలాంధ్ర, తెనాలి : వైఎస్సార్‌సీపీ పరిపాలనలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారికి పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందిస్తుందని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. తెనాలి పట్టణంలో పలు వార్డులలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జనరల్ ఓపి 176 మంది, సర్జరీ ఓపి 98మంది, ఫిజీషియన్ ఓపి 82మంది, ఆప్తమలజి ఓపి 181మందిని పరీక్షించి మందులను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీం, మున్సిపల్ కమిషనర్ యం.జశ్వంతరావు, మున్సిపల్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కఠారి వెంకటేశ్వరరావు, కుర్రాసుజాత, కొర్రా యశోదలక్ష్మి, హెల్త్ ఆఫీసర్ కారుమూరు హెలెన్ నిర్మల, వైసిపి నాయకులు తాడిబోయిన రమేష్, దుబాబ్ బాబు, డిప్యూటి డిఎంహెచ్ఓఈ అన్నపూర్ణ, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైదారెడ్డికి మాజీ ఉపరాష్ట్రపతి నివాళి

విశాలాంధ్ర-గుంటూరు : బీజేపీ సీనియర్ నాయకులు, బిల్డింగ్ కమిటీ ఛైర్మన్, ఏబీవీపీ పూర్వ సంఘటన ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది కాయితి సైదారెడ్డి భౌతికకాయాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీలకు చెందిన ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి సైదారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి పార్థివదేవంపై పార్టీ పతాకాన్ని ఉంచి అంతిమయాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి, కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, పాలూరి శ్రీనివాస్, చందు సాంబశివరావు, వనమా పూర్ణచంద్రరావు, జూపూడి రంగరాజు, వనమా నరేంద్ర కుమార్, సత్యమూర్తి, సురేంద్ర మోహన్, ఈదర శ్రీనివాసరెడ్డి, కిడాంబి దేవరాజ్, పాలపాటి రవికుమార్, భీమినేని చంద్రశేఖర్, కుమార్ గౌడ్, భాస్కర్, మంత్రి సుగుణ, పావని, అప్పిశెట్టి రంగా, మాధవరెడ్డి, అడ్డూరి శ్రీరామ్, షేక్ బాజీ, వంశీ కృష్ణ, రొంగల గోపి తదితరులు ఉన్నారు.

వేద ప్లాటినం హైబ్రిడ్ ప్రత్తి విత్తనంతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-గుంటూరు : క్రోసూరు మండల పరిధిలోని 88 తాళ్లూరు గ్రామంలో వేద సీడ్స్ వారి హైబ్రిడ్ ప్రత్తి విత్తనం వేద ప్లాటినం బిజీ-2 పంటను పొత్తూరి గోవిందరాజులు అనే రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 750 మంది రైతులు హాజరై పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వేద సీడ్స్ మార్కెటింగ్ డీజీఎం దావులూరి నాగబాబు మాట్లాడుతూ వేద ప్లాటినం హైబ్రిడ్ ప్రతి విత్తనం అన్ని రకాల నేలలకు అనువైన వంగడం అని, గులాబీ పురుగు, దోమపోటు, ఇతర తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తుందని తెలిపారు. ప్రత్తి తీయుటకు చాలా సులువైన విత్తనమని, ప్రతి చెట్టుకు 80 నుంచి 100 కాయలను కలిగి ఉంటాయని, ఎకరాకు 17 నుంచి 22 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు కె.పెద్దిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, రవితేజ, డీలర్లు, ఏరియా మేనేజర్ జె.రమేష్, రీజనల్ మేనేజర్ తోట సుబ్రమణ్యం, నామా శ్రావణ్ కుమార్, సాంబశివరావు, మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయం చేసే తత్వాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఖిద్మత్ టీం కార్యాలయంలో శుక్రవారం వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఐదు మంది నిరుపేద కుటుంబాల వారికి సుమారు రూ.25 వేల విలువైన నిత్యవసర సరుకులు, ఓ పేద విద్యార్థికి పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా అర్బన్ సీఐ మల్లికార్జునరావు హాజరై నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖిద్మత్ టీం వికలాంగులైన నిరుపేద కుటుంబాలకు సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో పేదవారికి సాయం చేసే తత్వాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం కన్వీనర్ షేక్ షఫీ, టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలియజేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గంలో ఎటువంటి సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమాలు పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 12వార్డు బారా ఇమాం పంజా ప్రాంతంలో వారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సైడ్ కాలువల్లో ఉన్న నిల్వ పూడికలు తీయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పట్ల ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు.

IN THE COURT OF HON'BLE IIIrd Addl SENIOR CIVIL JUDGE, AT DEVANAHALLI
O. S. NO. 1048/2007

BETWEEN : PLAINTIFF Name & Address Smt. Manjula. R, W/o Sri. B. N. Srikantaiah, D/o Sri. Ramaiah, aged about 45 years, residing at Byramangala Village, Bidadi Hobli, Ramanagara Taluk, Ramanagara 562 109.

DEFENDANT Name & Address SANNAPUTTAPPA & OTHERS

NOTICE UNDER ORDER V RULE 20 OF CPC, 1908 BY WAY OF PAPER PUBLICATION

To, PROPOSED DEFENDANT NO. 12
12. GADDIPATI SUDHAKAR, S/o LATE ANJAIAH, AGED ABOUT 52 YEARS, R/o FLAT NO. 4C, ROYAL ORCHID APARTMENT, NEAR SHUBHAM KALYANAMANDAPAM, GUNTUR, ANDHRAPRADESH.

PROPOSED DEFENDANT NO. 14
14. KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION, REP. BY ITS PRESIDENT SRI. KONERU SATYANARAYANA, S/o KONERU LAKSHMAIAH, AGED ABOUT 68 YEARS, OFFICE AT 29-36-38, MUSEUM ROAD, GOVERNOR PET, VIJAYAWADA, ANDHRA PRADESH – 560 002.

Whereas the above name Plaintiff have filed application to implead you as proposed defendant no. 12 & 14 in the suit instituted by plaintiff against the defendants for partition and separate possession with respect to below mentioned schedule property.

You are hereby summoned to appear before this court on **02.11.2023 at 11AM** in person or through advocate/pleader to answer the questions to the same, failing which suit will be heard and determined ex-parte.

SCHEDULE

ITEM No. 21:- All that piece and parcel of the Land in Survey No. 56, New Converted Survey NO. 56/3, situated at Binnamangalal Village, Kasaba Hobli, Devanahalli Taluk, Bangalore Rural District, measuring 36 guntas and bounded on: **East by:** Land of Chikka Veeraiah, **West by:** Government Land, **North by:** Land of Thimmappa, **South by:** Survey No. 52, 53 & 54.

ITEM No. 22:- All that piece and parcel of the Land in Survey No. 57, New Converted Survey NO. 57/3, situated at Binnamangalal Village, Kasaba Hobli, Devanahalli Taluk, Bangalore Rural District, measuring 26 guntas and bounded on: **East by:** Land of Chikka Veeraiah, **West by:** Government Land, **North by:** Land of Thimmappa, **South by:** Survey No. 52, 53 & 54.

Item No. 23:- Sy. No. 31 measuring to extent of 0-32 Guntas.
Item No. 24:- Sy. No. 33 measuring to extent of 0-31 Guntas.
Item No. 25:- Sy. No. 36 measuring to extent of 0-30 Guntas.
Item No. 26:- Sy. No. 38 measuring to extent of 0-29 Guntas, totally measuring 3 Acres 2 Guntas, situated at Binnamangala Village, Kasaba Hobli, Devanahalli Taluk, Bengaluru Rural, since all survey number lands are adjacent to each other and all together bounded on:
East by: Land of Muddamma, **West by:** Land of Shivanna, **North by:** Land of Sannaputappa, **South by:** Land of Lakshmidevamma.

Given under my hand & seal of the court, this 10th day of October 2023.

By Order of the Court
Sd/- Chief Ministerial Officer
Senior Civil Judge and J.M.F.C Court, Devanahalli

Advocate for Plaintiff
MANJUNATH. B R
NO. 69, OLD P.O ROAD, BYRAMANGALA, BIDADI HOBALI, RAMANAGARA-562 109.

దళితులు, ముస్లింలను దగా చేసిన జగన్

విశాలాంధ్ర-గుంటూరు : దళితులు, ముస్లిం మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వం చేసిన ద్రోహం రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయలేదని జనసేన నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ మండిపడ్డారు. 17వ డివిజన్ అధ్య క్షుడు ఏడుకొండలు ఆధ్వర్యంలో పలువురు దళిత, ముస్లిం మైనారిటీ యువతులు శుక్రవారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని తమ కుటుంబ సభ్యునిగా భావించి దళిత వర్గాలన్ని గత ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలిచాయన్నారు. ఎప్పు డైతే ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారో అప్పటినుంచి దళితులకు కష్టాలు ప్రారంభమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డ్ స్థాయిలో మెజారిటీ ఇచ్చారన్న కృతజ్ఞత కూడా లేకుండా దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సుమారు 27 పథకాలను తీసేసాడని ధ్వజమెత్తారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేయటం, శిరోముం డనం చేయించటం, ప్రశ్నించిన దళితులపై పిచ్చి వాడి ముద్ర వేసి నరకయాతనకు గురిచేయడం వంటి ఎన్నో దారుణాలకు వైసీపీ పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేక్రమంలో ముస్లిం మైనారిటీలను కూడా దగా చేశారని దుయ్యబట్టారు. అనంతరం పార్టీలో చేరిన యాదాల మహాలక్ష్మి, మోబీనా, తిరుపతమ్మ, శివకుమారి, మానస తదితరులను నేరేళ్ళ సురేష్, కటకంశెట్టి విజయలక్ష్మిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ హరి, ఉప్పు వెంకట రత్తయ్య, కొండూరి కిషోర్, చింతా రేణుకారాజు, సోమి ఉదయ్ కుమార్, పులిగడ్డ గోపి, మిద్దె నాగరాజు, నందూరి స్వామి, వడ్డె సుబ్బారావు, కరెంట్ శ్రీను పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్ట్‌లలో విజ్ఞాన్స్‌కు చోటు

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఏడుగురు అధ్యాపకులు వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్ట్‌లలో చోటు సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కె.చంద్రశేఖర్, డాక్టర్ పీలే కె.అబ్రహం, మెకానికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ కె.వెంకట రావ్, డాక్టర్ కె.బాలమురుగన్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, కెమికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి.సుబ్బయ్యలు వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్ట్‌లలో నిలిచారని తెలియజేసిందన్నారు. వారిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు అభినందించారు.

విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు : వామపక్ష పార్టీల పిలుపుమేరకు పొన్నూరు అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు సర్దుబాటు పేరుతో గత సంవత్సరం రూ.1400 కోట్లు భారం విద్యుత్ వినియోగదారులపై మోపిందన్నారు. శ్లాబులు మార్చి ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాల నుంచి వాడుకున్న కరెంటుకు ప్రతినెల ప్రజలు బిల్లులు చెల్లించినప్పటికీ మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ.6000 కోట్ల భారం వేసారన్నారు. గత నాలుగేళ్లలో రూ.25 వేల కోట్ల విద్యుత్ భారాలను ప్రభు త్వం ప్రజల నెత్తిన మోపిందన్నారు. ఈ నెల బిల్లులో 2014లో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్‌కు 20 పైసలు 2021వ సంవత్సరం మే నెలలో వాడిన విద్యుత్‌కు యూనిట్‌కు మరో 20 పైసలు 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటు యూనిట్‌కు 40 పైసలు మొత్తం కలిపి యూనిట్‌కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన మోపిందన్నారు. ప్రజలు జగన్‌కు కరెంట్ షాక్ ఇచ్చి గద్దె దింపి ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సర్దుబాటు చార్జీల విధానం రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరేటి సురేష్, దేవరకొండ శ్రీనివాసరావు, షేక్ హనీఫ్, జంపని గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

బడేపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-తాడికొండ : బడేపురం గ్రామంలో ఎంపీయూపీ పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. గుండె, బీపీ, షుగర్, చర్మ వ్యాధులు, గైనిక్, దగ్గు, జలుబు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, డిప్యూటీ తహశీల్దార్ కె.ప్రసాద్, ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ తోకల సరోజిని, గ్రామ కార్యదర్శి పి.శ్రీనివాసులు రెడ్డి, వైద్యులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు, వలంటర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదమ్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై-400013. బ్రాంచ్ చిరునామా: 3వ అంతస్తు, పున్నయ్య & వజ్రమ్మ కాంప్లెక్స్, డి.నం:59-6-17, కంచుకోటవారి వీధి, రామచంద్రనగర్, విజయవాడ-520008

స్థిర ఆస్తి విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 లోని నిబంధన 8(6) కింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 (6)తో చదివే సెక్షన్ 13(12) కింద స్థిర ఆస్తుల విక్రయానికి ఇ-వేలం విక్రయ నోటీసు.
లోన్ ఎకౌంట్ నం.లు TCFLA0454000011131536 పీవీకె అండ్ అసోసియేట్స్

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి ఈ కింద రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా.. టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/టిసిఎఫ్ఎస్ఎల్) కు తాకట్టు పెట్టబడిన, దిగువ సంతకందారు స్వాధీనంలోకి తీసుకున్న ఈ కింద ప్రస్తావించిన హామీగా పెట్టిన స్థిర ఆస్తిని సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (సర్ఫేసి చట్టం) (నం.54 ఆఫ్ 2002) యొక్క సెక్షన్ 13(2) కింద నోటీసుకు అనుగుణంగా టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు" & "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికపై తేదీ : నవంబరు 17, 2023 న విక్రయించనున్నారు. రుణగ్రహీత & సహ-రుణగ్రహీతలు/హామీదారులు ఐనగా...
(1) ఎం/ఎస్. పీవీకె అండ్ అసోసియేట్స్, దీనికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ పుట్టా శివకృష్ణ, నం.2-166, గ్రౌండ్ ఫ్లోర్, ఆత్మకూరు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503; (2) శ్రీ శివకృష్ణ పుట్టా తండ్రి వెంకటేశ్వరరావు పుట్టా, నం.4-24, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి, ఆంధ్రప్రదేశ్-522503; (3) శ్రీ శ్రీనివాసరావు పుట్టా తండ్రి పుట్టా వెంకటేశ్వరరావు నం.4-24, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి, ఆంధ్రప్రదేశ్-522503; (4) శ్రీ వెంకటేశ్వరరావు పుట్టా, తండ్రి రామకోటయ్య పుట్టా, నం.4-24, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి, ఆంధ్రప్రదేశ్-522503; (5) శ్రీమతి లక్ష్మీ పుట్టా, భర్త వెంకటేశ్వరరావు పుట్టా, నం.4-24, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి, ఆంధ్రప్రదేశ్-522503; (6) ఎం/ఎస్. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర జ్యువెల్లరీకి ప్రాతినిధ్యం వహిస్తున్న పుట్టా శ్రీనివాసరావు, నం.2-166, ఎఫ్ఎస్. ఆత్మకూరు రోడ్డు, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503. నుండి లోన్ ఎకౌంట్ నం.లు TCFLA0454000011131536 ద్వారా సెక్షన్ 13(2) కింద 20.09. 2022 నాటి నోటీసు ద్వారా డిమాండ్ చేసినట్లుగా 20.09.2022 నాటికి రూ. 66,07,013/- (అరవైఆరు లక్షల ఏడువేల పదమూడు రూపాయలు మాత్రమే)ల బకాయి మొత్తాన్ని తిరిగి రాబట్టుకునేందుకు హామీగా పెట్టబడిన ఆస్తి విక్రయించాల్సి ఉండును. ఎటువంటి వాయిదా/నిలిపివేయడం లేకుండా హామీగా పెట్టిన ఆస్తిని టిసిఎఫ్ఎస్ఎల్ ద్వారా నవంబరు 17, 2023న మధ్యాహ్నం 2.00 గం.లకు కింద పేర్కొన్న ఆస్తి ని ఇ-వేలం ద్వారా బ్రాంచ్ ఆఫీస్ - 3వ అంతస్తు, పున్నయ్య & వజ్రమ్మ కాంప్లెక్స్, డి.నం:59-6-17, కంచుకోటవారి వీధి, రామచంద్రనగర్, విజయవాడ-520008 వద్ద విక్రయించబడును. ఆస్తి కొనుగోలు కొరకు ఇ-వేలానికి ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి) తో కూడిన డిమాండ్ డ్రాఫ్టును టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, అధీకృత అధికారి తేదీ: నవంబరు 16, 2023 సా|| 5 గం.ల వరకు స్వీకరించెదరు.

హామీగా పెట్టిన ఆస్తి వివరాలు	స్వాధీనత వైపు నిర్మాణాత్మకం/భౌతికం	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు సొమ్ము (రూ.)
ఆస్తి నం. 1: ఏపీ, గుంటూరు జిల్లా పిన్ కోడ్: 522503, మంగళగిరి ఎస్‌ఆర్‌ఓ. పరిధిలో, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం మరియు పంచాయతీలోని డి.నం.208, 210లో 3 బిల్డింగ్స్‌లో ఉన్న 79.99 చదరపు గజాల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: పి లక్ష్మీనారాయణ ఆస్తి దక్షిణం: పి మల్లయ్య & ఇతరుల ఆస్తి పడమర: పి. దుర్గారావు యొక్క ఆస్తి ఉత్తరం: రోడ్డు.	నిర్మాణాత్మకం	రూ. 29,15,000/- (ఇరవై తొమ్మిది లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,91,500/- (రెండు లక్షల తొంబై ఒక్కవేల ఐదువందల రూపాయలు మాత్రమే)
ఆస్తి నం. 2: ఏపీ, గుంటూరు జిల్లా పిన్ కోడ్: 522503, మంగళగిరి ఎస్‌ఆర్‌ఓ. పరిధిలో, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం మరియు పంచాయతీలోని అసెస్‌మెంట్ నం.లు. 1999, 2000, 20221, 2002, 2003 మరియు 2004, డి.నం.లు 179/బి, 180/1, డోర్ నం.4-47/ఎఫ్1-1, 4-47/ఎఫ్1-2, 4-47/ఎఫ్2-1, 4-47/ఎఫ్2-2, 4-47/ఎఫ్3-1, 4-47/ఎఫ్3-2లో 193.6 చదరపు గజాలు లేదా 161.87 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఒక పాత ఆర్‌సిసి భవనం. హద్దులు: తూర్పు: పి లక్ష్మీనారాయణ ఆస్తి దక్షిణం: పి మల్లయ్య & ఇతరుల ఆస్తి పడమర: పి. దుర్గారావు యొక్క ఆస్తి ఉత్తరం: రోడ్డు.	నిర్మాణాత్మకం	రూ. 70,35,000/- (డెబ్బై లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ. 7,03,500/- (ఏడు లక్షల మూడువేల ఐదువందల రూపాయలు మాత్రమే)

విక్రయానికి పెట్టు హామీగాపెట్టి ఆస్తి/ఆస్తి వివరాలు పై షెడ్యూలు ప్రకారం ఉన్నవి. పైన పేర్కొన్న బకాయి మొత్తం వడ్డీ మరియు వ్యయాలు (విక్రయ వ్యయం సహా) 'అధీకృత అధికారి'కి సమర్పించినా లేదా సదరు బకాయి మొత్తం, వడ్డీ మరియు వ్యయాలు చెల్లించినట్లుగా ఆధారం ఇచ్చి ఆయన సంతృప్తి చెందినా విక్రయం నిలుపుచేయబడును. విక్రయ ప్రక్రియలో బాధ్యులుగా ఉన్న ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆస్తిని సొంతం చేసుకొనుట లేదా ఆస్తి విక్రయంలో ఏదేని ప్రయోజనం పొందేందుకు యత్నించడం కోసం బిడ్ వేయరాదు. విక్రయ తేదీకి ముందుగా రుణగ్రహీత టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కు పూర్తి బకాయిని చెల్లించిన పక్షంలో విక్రయం నిలిపివేతకు అర్హమైనది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లో పేర్కొన్న నిబంధనలు మరియు ఈ కింది ఇతర నియమాలు షరతులకు లోబడి విక్రయం ఉండును. ఇ-వేలం https://bankauctions.in ద్వారా నవంబరు 17, 2023 మ.2 గం. నుంచి 3 గం.ల వరకు ప్రతిసారి 10 నిమిషాల పరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఆస్తి కొనుగోలు కొరకు ఆస్తి బిడ్డను పైన పేర్కొన్న విధంగా 'టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్' పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ధరావత్తు సొమ్ము డిపాజిట్‌తో పాటు సమర్పించ వలెను. ఆస్తి తనిఖీ నవంబరు 03, 2023, ఉ.11 గం. నుండి సా.5.00 గం.ల మధ్య చేసుకోవచ్చును. గమనిక : బిడ్డాహిక విద్యుత్ అధీకృత అధికారి శ్రీ పిల్లుట్ల మాధవ్ ఇ-మెయిల్ ఐడి-p.madhav@tatacapital.com మరియు మొబైల్ నం. +919160126699 ద్వారా సంప్రదించవచ్చును. విక్రయం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కోసం దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://bit.ly/3QfNFrO నందు ఏర్పాటు చేసిన లింక్‌ను దయచేసి చదువ గలరు. లేదా అధీకృత అధికారి లేదా సర్వీస్ ప్రొవైడర్ M/s.4 Closureను సంప్రదించగలరు.

తేదీ : 14-10- 2023
ప్రదేశము : విజయవాడ

సం/- అధీకృత అధికారి
టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

పాడి రైతులను కాపాడేందుకే...

విశాలాంధ్ర-ఈపూరు : ప్రైవేట్ పాల డెయిరీల దోపిడీ నుంచి పాడి రైతులను కాపాడేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పాల వెల్లువ కార్యక్రమాన్ని ప్రారంభించిందని కొచ్చర్ల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని అగ్ని గుండాల గ్రామ సచివాలయ పరిధిలో మహిళా పాడి రైతులకు జగనన్న పాల విలువ పథకంలో భాగంగా రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కొచ్చర్ల పశువైద్యాధికారి శ్రీరాములు మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ కార్యక్రమం పాడి రైతులకు మేలుచేసే కార్యక్రమమని, పాలు అందించే మహిళా పాడి రైతులకు మెరుగైన ధర అందించడమే కాకుండా పాడి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అధిక పాల దిగుబడిని ఇచ్చే పాడి గేదెలు కొనుగోలు నిమిత్తం రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, పాడి గేదెల నిర్వహణకు పెట్టుబడి నిధి పీకేసీసీ కార్డుల ద్వారా రుణాలు మంజూరు చేయడం చెల్లింపులకు సంబంధించిన నిబంధనల గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ వెలుగు సిబ్బంది, గ్రామ సర్పంచ్, మహిళా పాడి రైతులు పాల్గొన్నారు.

కాకాని అప్పారావుకు పురస్కారం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక జాషువా కళా ప్రాంగణంలో శుక్రవారం నవ యుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలలో భాగంగా తిరుమల నర్సింగ్ హోమ్‌లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఆరోగ్య మిత్రాల సంఘం రాష్ట్ర కార్యదర్శి కాకాని అప్పారావు సేవలను గుర్తించి గుర్రం జాషువా ప్రతిభా పురస్కారం, పూలమాల, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్సీ ఎస్టీ ఆరోగ్య మిత్ర ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి మాట్లాడుతూ జాషువా తన కవిత్వం ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాషువా కళా సాంస్కృతిక సంఘం అధ్యక్షులు చిలకల జాన్ సుందర రావు, భాగవతుల రవికుమార్, కమలారామ్, ప్రముఖ న్యాయవాది పి.జాన్ లూకా, ప్రముఖ కళాకారుడు మందా వెంకటరావు, పి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలకు గీతమ్స్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-వినుకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి మండలం నిడమర్రు జడ్పీ హెచ్ హైస్కూల్లో జరిగినటువంటి ఆటల పోటీలలో గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అండర్ 14 ఖో ఖో పోటీలలో ఎం. వెంకట అభినాష్ రెడ్డి ఎంపిక కాగా , అండర్ 17 ఖో ఖో పోటీలలో ఎస్. ప్రమోద్ ఎంపిక ఎంపికైనట్టు వీరు త్వరలో చిత్తూరులో జరగబోయే రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణవేణి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభలో గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనటువంటి విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు సూర్య ప్రకాష్, సాల్మన్ రాజు, అంజిరెడ్డి, వీరాంజనేయులు, గోపి, పృథ్వి విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు బహూకరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బంగారు తల్లి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీల ఆరోగ్య పరిరక్షణకు బంగారు తల్లి కార్యక్రమం ప్రవేశపెట్టిందని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో వారికి బంగారు తల్లి కార్డులు పంపిణీ చేస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన పాదర్తి శివకోటి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ వారు పాఠశాలకు నాలుగు ఫ్యాన్లు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, ఐసిడియస్ సూపర్ వైజర్ కె.శశిదేవి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ తవనం రామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేరళ బృందం పర్యటన

విశాలాంధ్ర-యడ్లపాడు : కేరళ రాష్ట్రానికి చెందిన కేరళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ సంస్థకు(కెఐఎల్ఏ)చెందిన బితు బాలకృష్ణన్ తదితరులు శుక్రవారం యడ్లపాడు పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. పంచాయతీలు ఐఎస్ఓ 9001-2015 సర్టిఫికెట్ల కేటాయింపుకు అనువుగా ఉంటాయా లేదా అన్న పరిశీలన నేపథ్యంలో ఈ పర్యటన నిర్వహించారు. పల్నాడు జిల్లా మొత్తం మీద నకరికల్లు, యడ్లపాడు పంచాయతీలను ఎన్నిక చేసినట్టు తెలిపారు. పంచాయతీల్లో సౌకర్యాలు, ఉద్యోగుల పనితీరు, రికార్డుల పరిరక్షణ, పర్యవేక్షణ వంటి పలు అంశాలను పరిశీలించారు. పంచాయతీ సర్పంచ్ హేమ పర్యవేక్షించారు. ఈ పరిశీలనలో స్థానిక ఎంపీడీఓ వై హనుమారెడ్డి, ఈఓఆర్‌డి వరూధిని, పంచాయతీ కార్యదర్శి శశికళ, జిల్లా పరిషత్ అధికారులు నరసింహ నాయక్, నిరంజనారావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతతో ఆటలాడుతున్న సర్కార్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఎస్సై అభ్యర్థుల నియామకాలకు సంబంధించి నిర్వహిస్తున్న దేహదారుఢ్య పోటీ పరీక్షలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిబంధనలు తుంగలో తొక్కుతూ నిరుద్యోగ యువతతో ఆటలాడుకుంటున్నారని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 వేల మంది దేహదారుఢ్య పరీక్షలకు హాజరైతే 2019 ఎత్తు కొలిచినప్పుడు అర్హత పొందిన అభ్యర్థులు 2023లో ఎత్తు తగ్గారని సుమారు ఐదు వేల మందిని అధికారులు తిరస్కరించారని పేర్కొన్నారు. గతంలో ఎత్తు విషయంలో అర్హత పొందిన వారు ఈ సంవత్సరంలో ఎలా తగ్గుతారు, అర్హత లేకుండా పోతారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది అభ్యర్థులు రాష్ట్ర గౌరవ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. బాధితుల తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారని చెప్పారు.. శనివారం మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని కోర్టులో తీర్పు వచ్చే వరకు తాత్కాలికంగా వాయిదా వేయాలని బాధితుల తరుపున కోర్టును అభ్యర్థించామని చెప్పారు.

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం వెంటనే వారి జీతాలు విడుదల చేయాలని ఏఐటీయూసీ నాయకులు కొప్పరపు మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు కలసి జీతాల పెంపపై వినతి పత్రాన్ని ఏవో వాణి, జూనియర్ అసిస్టెంట్ భారతీలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు రాకపోవడం వలన వారి కుంటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని తెలిపారు. కార్మికులకు భద్రతా పరికరాలైన గ్లౌజులు, మాస్కులు, చెప్పులు, నూనెలతో పాటు యూనిఫాం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దయామణి, సుందరరావు, నాగేశ్వరరావు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి: సీపీఐ

విశాలాంధ్ర-బొల్లాపల్లి : గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు తక్షణమే చెల్లించాలని సీపీఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత పది నెలల కాలం నుంచి పారిశుద్ధ్య కార్మికులకు గ్రామీణ ప్రాంతాలలో వేతనాలు చెల్లించకపోవడంతో వారి జీవనం అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అసలే పేదరికపు సమస్యలతో అల్లాడుతున్న వీరికి ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ గ్రామాలను ఆరోగ్యవంతంగా కాపాడుతున్నప్పటికీ వీరి కుటుంబాలు మాత్రం పస్తులతో అనారోగ్యం పాలు కావడం విచారకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వీరికి బకాయిలతో సహా పూర్తిగా వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. ఈ మేరకు తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా బొల్లాపల్లి మండల ఎంపీడీవో, ఎంపీపీలకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి గ్రామ సీపీఐ కార్యదర్శి షేక్ సైదావలి, దాశరథి, నాగేశ్వరరావు, ఆదాం, దావీదు, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఈపూరులో : మురుగు కాలువలను తీస్తూ అనారోగ్యాలను లెక్కపెట్టకుండా మురుగు నీటిలో మునిగితేలుతూ చాలీచాలని వేతనాలతో పారిశుద్ధ్య కార్మికులు జీవనాన్ని కొనసాగిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ వినుకొండ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ మండల నాయకులు ఊట్ల రామారావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు మండల కేంద్రమైన ఈపూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 13 నెలల కుపైగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని వారి కుటుంబాలు గడవడం కష్టంగా ఉంద న్నారు. గ్రామపంచాయతీ నిధులలో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసిన అమలు కావడం లేదని పేర్కొన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని, కనీసం కార్మికులు అందరికీ పక్కా స్థలం ఇల్లు ఇవ్వలేదని, యూనిఫాం, రక్షణ పరికరాలు, పని ముట్లు సకాలంలో కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. వేతనాలు చెల్లించకపోతే కార్మికులు ఏమి తిని ఉద్యోగాలు చేస్తారని ప్రశ్నించారు. కార్మికులకు రూ.21 వేలు చెల్లిం చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫామ్, గుర్తింపు కార్డులు ఉచితంగా సరఫరా చేయాలని, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని, వేతనాలతో కూడిన సెలవులు, మెడికల్ సెలవులు, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగ విరమణ తర్వాత రూ.10 వేలు పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన, ధర్నా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలి
- శివశక్తి ఫౌండేషన్‌పై విష ప్రచారం తగదు
- జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రైతాంగం, ప్రజలు, సాగు. తాగు నీరు లేక అల్లాడుతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రైతు ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నడుస్తున్నదన్నారు. కనీసం ఆరుతడి పంటలకు కూడా నీరు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి దోపిడీయే తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. చంద్రబాబు హయాంలో గోదావరి జలాలు సముద్రానికి వెళ్లకుండా ప్రాజెక్టుకు తరలించేందుకు ప్రారంభోత్సవం చేస్తే. నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు. సాగర్ జలాలపై. రైతన్న సమస్యలపై. ఏమాత్రం పట్టించుకోకుండా దున్నపోతుపై. వర్షం పడిన చందాన వ్యవహరిస్తున్నాడని జీవి విమర్శించారు. సాగర్ జలాలతో జిల్లాలో ఒక్క చెరువు నింపలేదని, చేపలు వేసిన చెరువులలో కలుషిత నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో 25 మంది వైసీపీ ఎంపీలు ఉండి కూడా. కృష్ణా జలాల పంపిణీపై కేంద్రంతో మాట్లాడలేక దద్దమ్మలుగా మారారన్నారు. ఇక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బాబాయ్ హత్య కేసు నుంచి తమ వారిని ఎట్లా బయటపడేయాలా అంటూ ఢిల్లీ నేతల చుట్టూ తిరుగుతున్నాడు తప్ప రాష్ట్ర సమస్యలపై నోరు విప్పడం లేదని జీవి అన్నారు. ఇక జలజీవన్ మిషన్ అంటూ నాలుగేళ్లుగా ప్రభుత్వ కాలయాపన చేస్తున్నదన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలంలో పలు తండాల ప్రజలు మంచినీటి కోసం అల్లాడుతున్నారని, పంటలు ఎండిపోతుండగా బోడిపాలెం తండాలో మంచినీటి కోసం ప్రజలు రాత్రులు జాగారం చేయాల్సి వస్తుందని జివి అన్నారు. రాజమండ్రి జైల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆరోగ్యం సరిగా లేనందున తక్షణం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. తక్షణం బాబుకు మెరుగైన వైద్య అందించాలని లేనిచో రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో జైలు గోడలు బద్దలు కొట్టుకుని వచ్చి చంద్రబాబుని కాపాడుకుంటారని జీవీ హెచ్చరించారు. చంద్రబాబు బయటకు వస్తే మళ్లీ ప్రజల వద్దకు వెళితే తమ కొంప మునుగుతుందన్న భయంతో జైలు నుండి బయటకు రాకుండా చేస్తున్నారని అన్నారు. శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్‌పై ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు విష ప్రచారం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. రాజకీయాలకతీతంగా సమాజ సేవే ధ్యేయంగా గత 30 ఏళ్లుగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు పలు సేవా కార్యక్రమాలతో పాటు. కంటి ఆపరేషన్లు, ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తమ ఫౌండేషన్కు ఎక్కడి నుంచో నిధులు వస్తున్నాయని ఎమ్మెల్యే బొల్లా విష ప్రచారం చేస్తున్నారని, నాలుగేళ్లుగా ఎందుకు రుజువు చేయలేకపోయారని జీవీ అన్నారు. అధికారం ఉందన్న అహంకారంతో ఎమ్మెల్యే మాట్లాడు తున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పి.దాసయ్య, పి.అయూబ్ ఖాన్. వీరాంజనేయరెడ్డి, హనుమ నాయక్ పాల్గొన్నారు.

గ్రామ కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-వినుకొండ: పంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులకు గత 10 నెలలుగా వేతనాలు ఇవ్వక వారి కుటుంబాలు గడవక చాలా ఇబ్బందులు పడుతున్నారు. నగరాలలో పట్టణాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనంగా ప్రభుత్వం రూ.21వేలు ఇస్తున్న గ్రామాలలో పనిచేస్తున్న వారికి రూ.10వేలుచెల్లిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలు కల్పిస్తామని ఏఐటీయూసీ నాయకులు బూదాల సాగర్ బాబు చెప్పారు. పంచాయతీల్లో నిధులు లేవని రూ.6వేలే ఇస్తున్నారు. ప్రస్తుతం అవికూడా ఇవ్వటం లేదు. అధికారులను మొరపెట్టుకున్న ఫలితం శూన్యం. వారితో వెట్టి చాకిరీ చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా వారి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పి వేణు గోపాల్, ఎం మహేష్ బాబు, ఇత్తడి శ్రీను, ఎం సుందరరావు, అంకాలు ,వీరన్న, డేవిడ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన-టీడీపీలకు పట్టం కట్టాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : బీసీలకు రాజ్యాధికారం రావాలంటే జనసేన-టీడీపీలకు పట్టం కట్టాలని నియోజకవర్గ జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు కోరారు. గురువారం రాత్రి ధూళిపాళ్లలో జరిగిన బీసీ సదస్సులో ఆయన మాట్లాడుతూ బీసీ కులాలు అభివృద్ధి చెందాలని, రాజ్యాధికారంలోకి రావాలని పవన్ కళ్యాణ్ పరితపిస్తున్నరన్నారు. జగన్ ఎన్నో చేస్తానని వాగ్దానాలు చేశారని వాటిని అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో కొమ్మిశెట్టి సాంబశివరావు, పార్వతీ నాయుడు, ముప్పన వెంకటేశ్వరరావు, యానాం మురళి గౌడ్, యడవల్లి కొండలు గౌడ్, నల్లబోతుల గాలయ్య వాల్మీకి, మునగాల శ్రీని ముదిరాజ్, గన్నమనేని శ్రీనివాసరావు, బత్తుల శివ, కామినేని బాలకృష్ణ, కుమ్మరి ఏడుకొండలు, నాదెండ్ల నాగేశ్వరరావు, రంగిశెట్టి సుమన్, తోట నర్సయ్య, తాడువాయి లక్ష్మి, చిలకా పూర్ణ ఆర్కే, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు

విశాలాంధ్ర-అమరావతి : శైవక్షేత్రాలలో అగ్రగామిగా వెలుగొందుతున్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు ఈ నెల 15వ తేదీ ఆదివారం నుంచి 23వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి గోపి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15వ తేదీ నుంచి ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో దర్శనమిస్తారని అమ్మవారికి నిత్య క్రతువులు కొనసాగుతాయని ప్రతిరోజు అమ్మవారిని స్వామివారిని సేవించేందుకు పెద్దసంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా కోరారు. కార్యక్రమంలో శరన్నవరాత్రుల ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. ప్రధాన అర్చకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-నరసరావుపేట: విద్యుత్ లైన్ల మరమత్తులు కారణంగా ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నరసరావుపేట పట్టణ, రూరల్ మండల పరిధి లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విద్యుత్ అంతరాయానికి ప్రజలందరూ సహకరించాలని నరసరావుపేట విద్యుత్ శాఖ డిఇ కార్యాలయం ప్రకటనలో పేర్కొంది.

బంగారు తల్లి యాప్‌లో అప్లోడ్ చేయండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో బంగారు తల్లి హిమోగ్లోబిన్ ప్రోగ్రాం కార్డు ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి, ఎమ్మార్వో జియావుల్ హక్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రక్తహీనతతో బాధపడే బాలికలకు ఐఎఫ్ఏ మాత్రలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వాటిని సక్రమంగా వాడి రక్తహీనత నుండి బయట పడాలని తెలిపారు. బంగారు తల్లి యాప్‌లో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహారావు, హెచ్ఎం రమణ, సాంబశివరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

విశాలాంధ్ర-నరసరావుపేట: స్కిల్ స్కాం అంటూ చంద్రబాబును అక్రమంగా ఇరికించారని అది బూటకపు స్కాంగా తేలిపోయిందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పట్టణంలో టిడిపి శ్రేణులు 31వ రోజు చేపట్టిన నిరసన దీక్షలో టిడిపి ఇంచార్జీ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డికి ప్రజాసమస్యలు పట్టడం లేదన్నారు. అధిక ధరలతో ప్రజలు అల్లాడుతుంటే ప్రతిపక్ష నేత చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి రాక్షసానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరావు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ గౌతమీ, కడియాల రమేష్, పూదోట సునీల్, సీపీఐ నాయకులు కాసా రాంబాబు, పులిమి వెంకట రామిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవీంద్ర, కొట్ట కిరణ్ కుమార్, కుమ్మేత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడిగొప్పల అమ్మవారి హుండీ ఆదాయం రూ.7 లక్షలు

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండల పరిధిలోని అడిగోప్పల గ్రామం శివారు నిదానంపాడు అగ్రహారంలో వేంచేసియున్న అడిగోప్పల శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలను లెక్కించగా రూ.7,46,979ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. 29 రోజుల పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కుబడులు హుండీల్లో సమర్పించుకున్నారు. శుక్రవారం ఆలయ ముఖమండపంలో పర్యవేక్షణాధికారిగా పేటసన్నిగళ్ళ గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సైదమ్మ బాయి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు. హుండీ లెక్కింపులో అధికారులు, కరాలపటి సుబ్బారావు, కలవల వెంకటేశ్వర్లు, తాత్కాలిక సిబ్బంది, అర్చక, పరిచారిక, నాయి బ్రాహ్మణులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరుతో ఆయకట్టుకు అన్యాయం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ప్రభుత్వ తీరుతో ఆయకట్టుకు అన్యాయం, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత విధానం జలవనరుల శాఖామాత్యులు సకాలంలో స్పందించని కారణంగా ఖరీఫ్ కుప్పకూలిపోయిందని పల్నాడు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి, న్యాయవాది పూజల కోటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రైతుపక్షాన ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయించడం రాష్ట్ర ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. లోకేష్ పట్ల అంబటి అనుచిత వ్యాఖ్యలు అ సందర్భ ప్రేలాపనలు, దిగజారుడు రాజకీయం కాదా అని కోటయ్య ప్రశ్నించారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కోటయ్య మాట్లాడారు. సత్తెనపల్లి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతిరావు, న్యాయవాదులు బోడపాటి లక్ష్మి, చిన్నయ్య, దివ్వెల శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అడిగోప్పల గ్రామంలో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం నుండి శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవములు జరుగుతాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలని కోరారు.

పాఠశాలలో బంగారు తల్లి కార్యక్రమం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : స్థానిక క్యాంప్-2 మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం బంగారు తల్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాచర్ల ఎంపీడీవో సరోజినిదేవి విద్యార్థినులకు, వారి తల్లులకు రక్తహీనతపై పోరాటంలో భాగంగా కుమార్తెలకు ఆరోగ్యకర ఆహారమైన గ్రుడ్లు, పాలు, ఐరన్ పుష్కలంగా ఉండే పదార్థాలను, ఐరన్-ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్‌ను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హిమోగ్లోబిన్ పరీక్ష చేయించి పిల్లల హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకునేలా కృషి చేయాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులచే విద్యార్థినులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి బంగారుతల్లిగా ఎదగటానికి కృషి చేస్తానని ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థినులు, తల్లిదండ్రులకు హిమోగ్లోబిన్ ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల డిప్యూటీ తహశీల్దార్ వాణి, ఎంఈవో అల్లి సురేష్, ఈవో కోటేశ్వరరావు, నాగులవరం సర్పంచ్ గోగిరెడ్డి వెంట్రావమ్మ వెంకటేశ్వరరెడ్డి, ఆర్ఎస్ఐ ఫణికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, పాఠశాల హెచ్ఎం ఏ.మల్లిఖార్జునరావు, ఉపాధ్యాయులు ఎస్‌కే మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు దసరా

విశాలాంధ్ర-మాచర్ల : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద బతుకమ్మ ఆట పాటలతో పలువురు ఉపాధ్యాయినిలు సంబరాలు నిర్వహించారు. అమ్మవారి రోజు వారి అలంకరణలో భాగంగా పలువురి చిన్నారుల నవ దుర్గామాత వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తమ పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు, తెలుగువారి పండుగల ప్రాధాన్యత పట్ల అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని శావల్యాపురం, కారుమంచి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎడిఈ భవనం వెంకటేశ్వర రెడ్డి, ఎఈ గాంధీబాబు శుక్రవారం తెలిపారు. రెండవ శనివారం సందర్భంగా విద్యుత్ ప్రసారానికి అడ్డంకిగా ఉన్న చెట్లను తొలగించేందుకు..అలాగే సాదారణ మరమ్మతులు జరుగుతున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా ఉండదని, ఇందుకు మండలంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

సబ్సిడీపై రైతులకు శనగలు పంపిణీ

విశాలాంధ్ర-శావల్యాపురం : రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీపై అందిస్తున్న శనగలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కారుమంచి రైతు భరోసా కేంద్రంలో శనగల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు 40 శాతం రాయితీతో ఎకరాకు 40 కిలోల చొప్పున రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. శనగలు 20 కిలోల సంచి 1620 రూపాయలు ఉండగా సబ్సిడీ పోను రూ.972లకు ప్రభుత్వం రైతులకు అందిస్తుందని తెలియజేశారు. రైతులందరూ బయటి మార్కెట్లో కల్తీ విత్తనాలు కొని మోసపోవద్దని, రైతు భరోసా కేంద్రం ద్వారా అందించే మంచి శనగల ద్వారా మంచి దిగుబడి పొందవచ్చని పేర్కొన్నారు. ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పొలం పాసు పుస్తకం నకలు అందించి శనగలు పొందాలని, కౌలు రైతులందరూ తమ యజమాని బయోమెట్రిక్ వేయించి శనగలు పొందాలని తెలిపారు. సోమవారం నుండి రైతులకు శనగలను అందజేయనున్నట్లు వీహెచ్ఏ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సొసైటీ అధ్యక్షులు బొల్లా శివ, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ వరలక్ష్మి, రైతులు ఇడపలపాటి అరుణ, హనుమంతరావు, పెనుమాక హనుమంతరావు, పోతకమూరి మల్లికార్జునరావు, కేతినేని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'మన ప్రేమ కావ్యాంజలి' షూటింగ్ సందడి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : స్వర్ణ సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'మన ప్రేమ కావ్యాంజలి' సినిమా షూటింగ్ సత్తెనపల్లిలో సందడి చేస్తుంది. చిత్రంలోని సన్నివేశాలను సత్తెనపల్లి పట్టణంలోని వైసీపీ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ వల్లెం నరసింహారావు గృహంలో షూటింగ్ సన్నివేశాలను నిర్వహిస్తున్నారు. హీరోయిన్ ఫాదర్‌గా సత్తెనపల్లికి చెందిన చెన్నకేశవ రాజనర్సింహ పాత్రలో నటిస్తున్నారు. అదేవిధంగా పిడుగురాళ్లకు చెందిన రామకోటయ్య రాజనర్సింహకి నమ్మినబంటుగా 'తలతిక్క' పాత్రలో విచిత్ర వేషధారణలో నటించారు. వీరి ఇరువురిపై కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. తండ్రి కూతుర్లుగా నటించిన హీరోయిన్ కావ్య, తండ్రి రాజనర్సింహ, హీరోయిన్ తల్లిగా పిడుగురాళ్లకు చెందిన మహిళపై చిత్రీకరించిన కొన్ని సన్నివేశాలు యువతను ఆలోచింపజేశాయి. 'ఇది మన ప్రేమ కావ్యాంజలి' సినిమాలోని హీరోయిన్ కావ్య, హీరో సుబ్బుల సొంత పేర్లనే వారి పాత్రలకు ఉపయోగించడం జరిగిందని చిత్ర దర్శకులు సిద్దెల సురేష్ తెలిపారు.

చంద్రబాబు ప్రాణాలకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సీఎం జగన్ కుట్రల నుంచి చంద్రబాబు ప్రాణాలకు రక్షణ కల్పించాలని.. ఆయన భద్రతపై తక్షణమే గవర్నర్, కేంద్రం జోక్యం చేసుకోవాలని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ప్రాణాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, సరైన చికిత్స అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు భద్రతపై మొదట్నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నామని, భద్రత అంటే భౌతికపరమైన రక్షణ ఒక్కటే కాదని, ఆరోగ్యం విషయంలో కూడా మాకు మొదట్నుంచీ అభ్యంతరాలు, ఆందోళనలు ఉన్నాయన్నారు. 3 దఫాలు సీఎంగా పనిచేసిన వ్యక్తి, దేశంలోని అతికొద్దిమంది వీఐపీల్లో ఒకరైన చంద్రబాబు పట్ల ఇలాగేనా ప్రవర్తించేదని అని ప్రత్తిపాటి మండిపడ్డారు. కనీసం ఆయన వయసుకు, ఆరోగ్యానికి కూడా గౌరవం ఇవ్వకుండా ఆయన కనీస హక్కులను గౌరవించకుండా చంద్రబాబు ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. జైలుకు వెళ్లే ముందు 73 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు ఎంత ఆరోగ్యంగా ఉన్నారో, ఎంత దృఢంగా ఉన్నారో దేశమంతా చూసిందన్నారు. అలాంటి వ్యక్తి ఈరోజు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలకు కారణం ప్రభుత్వ కుట్రలు కాక మరేమిటని ప్రశ్నించారు.

ఎక్స్‌ప్రెస్ రైల్లో జనరల్ బోగీలు పెంచాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-వినుకొండ: దేశవ్యాప్తంగా ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న రైల్వే శాఖ ప్రతి రోజు దేశం వివిధ ప్రాంతాలకు కోట్ల మంది ప్రజలు రైలులోనే ప్రయాణం చేస్తున్నారని రైల్వే శాఖ కూడ ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తుందని ప్రమాదాలు కూడా జరగకుండా నిరంతరం రైల్వే సిబ్బంది కృషి చేస్తుందని, టిక్కెట్టు రెట్లు కూడా అందుబాటు ధర ఉండటం శుభ పరిణామమని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల సాగర్ బాబు అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వినుకొండ రైల్వే స్టేషన్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ బాబు మాట్లాడుతూ కరోన కారణంగా ప్యాసింజర్ రైళ్లు నిలిపివేయడం తరువాత తిరిగి పునఃప్రారంభం కావడం లేదని కేవలం ఎక్స్‌ప్రెస్ రైళ్లు తిరగటంతో ఎక్కువ రిజర్వేషన్ భోగీలు ఉన్నాయని జనరల్ బోగీలు ప్రతి రైళ్లకు రెండు మాత్రమే జనరల్ బోగీలు ఉన్నాయని దీనివల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. జనరల్ బోగీలలో ప్రజలు ఒకరిపై ఒకరు నిలుచుని ప్రయాణం చేస్తున్నారు అన్ని వర్గాల ప్రజలు వందే భారత రైల్లో ప్రయాణం చేయాలంటే టిక్కెట్ ధరలు తగ్గించాలని ఆయన కోరారు విమాన స్థాయి ధరలు వందే భారత్ రైలుకు ఉన్నాయని సంస్కరణల పేరుతో లాభాలు వస్తున్న రైల్వేను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ప్రైవేటీకరణ చేస్తే ఉద్యోగాల సంఖ్య తగ్గటం టికెట్ ధరలు పెరగడం అవకాశం ఉందని ఆయన విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థగా రైల్వేను కొనసాగించాలని అఖిలభారత యువజన సమాఖ్య డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైల్వే స్టేషన్ అధికారులకు వినతి పత్రం అందజేసే కార్యక్రమం చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి పులిపాటి శశి కుమార్. అధ్యక్షులు అర్జున్ ఏఐవైఎఫ్ నాయకులు కుంచాల అఖిల్, శ్రీకాంత్, జానీ, హరి ,నవీన్ ,శివ, చందు ,తదితరులు పాల్గొన్నారు

CHANGE OF NAME & ADDRESS

MY NAME IS SPELLED AS **IYENAKOTA SIAVAIAH** INSTED OF IYENAKOTA SIVAIAH IN MY PASS PORT ALONG WITH MY ADDRESS AS DOOR NUMBER 3-4-53, OLD SUGALI COLONY 3rd WARD, SATTENAPALLI, GUNTUR PIN 522 403 AP., PRESENTLY I AM RESIDING AT HOUSE NUMBER 3-4-53/A, OLD SUGALI COLONY, RAILWAY STATION ROAD, SATTENAPALLI, GUNTUR, ANDHRA PRADESH 522403.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాలకు అమలు చేస్తున్న పథకాలపై రైతులకు, ఆర్బీకే సిబ్బందికి అవగాహన కలిగించాలని వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోటా హరిప్రసాద్ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలోని వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 40 శాతం రాయితీపై శనగలు అందిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు కిసాన్ డ్రోన్ పథకంను ఉపయోగించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.రామమోహనరెడ్డి, హబ్ మేనేజర్ కె.సమరనాథ్, పశుసంవర్ధకశాక అధికారి అరుణ, ఉద్యానశాఖ అధికారి రవిప్రకాశ్, సలహా కమిటీ సభ్యులు, రైతు భరోసా సిబ్బంది ఉన్నారు.

'దండా' మృతికి ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక టీడీపీ సీనియర్ నాయకుడు దండా రామాంజనేయులు అకాల మరణం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదలకు వరం ఆరోగ్య సురక్ష పథకం

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ తెలిపారు. మండలంలోని చెరుకూరు సచివాలయం-2 పరిధిలోని కొత్తపాలెంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వైద్య పరీక్షలతో వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఎంపిడిఓ ప్రద్యుమ్నకుమార్, కార్యదర్శి కొసనా సత్య నారాయణ, సర్పంచ్ పేరం సుబ్బారావు, కొత్తపాలెం సర్పంచ్ పాలపర్తి సంపూర్ణమ్మ, వైస్ఎంపిపి వీరయ్య, వైద్యులు మైత్రేయి, విశాల్, శ్రీనిత్య, కరీం బాబు, గౌతమ్, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.

తాగునీటి సరఫరాలో అధికారులు విఫలం

విశాలాంధ్ర-అద్దంకి ; పట్టణ ప్రజలకు తాగు నీరు అందించడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారని తెలుగుదేశంపార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్ ధ్వజమెత్తారు. శుక్రవారం అద్దంకి పురపాలక సంఘం సాధారణ సమావేశం కౌన్సిల్ హాలు నందు చైర్పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే టీడీపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో అన్ని ప్రాంతాలలో ప్రజలు తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ఏఈ మరియదాస్ మాట్లాడుతూ ఓవర్ హెడ్ ట్యాంక్కు లీకులు వస్తున్నందున సగానికే నింపి నీటిని సరఫరా చేస్తున్నామని వారం రోజులలో రిపేర్లు చేయించి పట్టణ ప్రజలందరికీ తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో అజెండాలో పొందుపరచిన అభివృద్ధి పనులకు సంబంధించిన 31 అంశాలను కౌన్సిల్ సభ్యులు తమ ఆమోదం తెలిపారు. సమావేశంలో కమీషనర్ బి,శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్,వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేఆర్కే కళాశాలకు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

విశాలాంధ్ర-అద్దంకి; రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కెఆర్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 13 సీలింగ్ ఫ్యాన్లను విరాళంగా అందజే శారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి,మోహనరావు, విశ్రాంత ఆర్జెడి యు,దేవపాలన, రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజారోగ్యానికి భరోసా

విశాలాంధ్ర-అద్దంకి; జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి భరోసా కల్పిస్తుందని నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం మణికేశ్వరం గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. పేద ప్రజల ఆరోగ్యమే ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిభిరాలకు ప్రజాభిమానం వస్తుందన్నారు. వైద్యులు ఆయా గ్రామాలకు వెళ్లి శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సైకిల్ యాత్ర

విశాలాంధ్ర - మార్టూరు : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం సంతమాగులూరు మండలంలోని మక్కెనవారిపాలెం నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించి కొమ్మలపాడు మామిళ్ళపల్లి, కుందూరు, పరిటాలవారిపాలెం వరకు నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతో నియోజకవర్గం నుండి సైకిల్ యాత్ర చేపట్టినట్టు ఎమ్మెల్యే వివరించారు. ఈ యాత్రలో మండలంలోని తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పంట పొలాలు సందర్శించిన అధికారులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఆర్.విజయ బాబు మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్లు పొన్నపల్లి గ్రామంలోని పంట పొలాలను సందర్శించి రైతులకు సూచనలు అందించారు. ప్రస్తుతం పంట ఆకు ముడత తెగులు ఆశించే అవకాశం ఉందని నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. నివారణ కాను వేప నూనెను లేదా క్లోరి ఫైరిఫాస్ లేదా మోనోక్రోటోఫాస్ 1పాయింట్ 6 మిల్లీమీటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దాసరి మాధవి,గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

దసరా సెలవులలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర - చీరాల : దసరా సెలవుల్లో చీరాల శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలు ధనమ్మ మాట్లాడుతూ ఆదివారం నుంచి అక్టోబర్ 24 తేదీ వరకు దసరా సెలవులు సందర్భంగా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చట్టం నాకు చుట్టం.. ఏమైనా చేస్తా... అడిగేదెవరు..?

విశాలాంధ్ర - రేపల్లె : చట్టం తనకు చుట్టమంటాడు, నా చేతిలో అధికారం ఉంది ఏమైనా చేస్తానని బెదిరింపులకు పాల్పడతాడు. న్యాయం చేయమని స్టేషన్కు వెళ్ళితే, దొంగలను దొరలుగా, మంచి వారిని దొంగలుగా చిత్రీకరిస్తాడు. పైసలిస్తే ఏ పనైనా చేస్తానంటాడు.ఎదురు చెప్తే గంజాయి, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తానని భయభ్రాంతులకు గురిచేస్తాడు. ఇది సినిమాలో చూపించే పోలీసు వ్యవహారం కాదు, జిల్లాలోని రేపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న శివ శంకర్ లీలలు. అమాయకులపై ఇతను పెట్టిన అక్రమ కేసులు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా నియోజకవర్గంలోని చెరుకుపల్లి,నగరం పోలీస్ స్టేషన్ పరిధిలో పేద,మధ్యతరగతి ప్రజలపై అనేక అక్రమ కేసులు పెట్టాడని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. భూ సెటిల్మెంట్లు,గ్రూప్ తగాదాలు, దందాలు, మని సెటిల్మెంట్లు ఇతర సివిల్ కేసులలో బడ బాబులకు తనదైన శైలిలో కొమ్ము ఖాస్తు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తప్పుడు కేసులను ప్రోత్సహిస్తూ ప్రజలను వేధింపులకు గురిచేస్తున్న సీ.ఐ శివశంకర దుశ్చర్యల పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. హత్యను ఆత్మహత్యగా, దొంగలను దొరలుగా చిత్రీకరించటంలో ఆరితేరాడు. చట్టం, న్యాయం, ధర్మాన్ని కాపాడాల్సిన పోలీస్ ధర్మాన్ని దారి తప్పిస్తూ, న్యాయానికి వక్ర భాష్యం చెప్తున్న సీ.ఐ శివ శంకర్ చర్యలపట్ల ప్రజలు విస్తుపోతున్నారు. ఇటీవల చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామంలో ఓ యువతి ఆత్మహత్య చేసుకుని మరణించింది. కేసు దర్యాప్తు లో భాగంగా ఆ యువతి కాల్ డేటా తీసుకుని భారీ వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణల వెల్లువెత్తుతున్నాయి. ఆ యువతితో మాట్లాడిన యువకులపై కేసులు నమోదు చేస్తానని బేదిరించి, అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. బాధిత కుటుంబానికి న్యాయం చెయ్యాల్సిన సీఐ శివ శంకర్ మానవత్వాన్ని మరచి కర్కశంగా శవంతో చిల్లర వ్యాపారం చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ యువతి కేసుకు సంబంధించి డబ్బు వసూళ్ళలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషించటం విశేషం. మరో కేసులో తెనాలి చెందిన వ్యక్తి చెరుకుపల్లి బ్యాంకులో చిరుద్యోగిగా పనిచేస్తూ మండలంలోని అరుంబాకాలో డాబాపై నుండి ప్రమాదవశాత్తు కిందపడి మరణించాడు.సదరు సీఐ మరణించిన వ్యక్తి ఫోన్లో తనతో చివరిగా మాట్లాడిన వ్యక్తుల జాబితాను తీసి వారిని పిలిపించి,అతను మరణించటానికి మీరే కారణం మీపై హత్య కేసు నమోదు చేస్తామని బెదిరించి లక్షల్లో డబ్బు వసూళ్లకు పాల్పడ్డాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని కనగాల బీఎడ్ కాలేజీలో ప్రైవేట్ లెక్చరర్గా పనిచేస్తున్న వ్యక్తి తనకు యాజమాన్యం 24 నెలలుగా జీతం ఇవ్వటం లేదని, న్యాయం చెయ్యమని స్టేషన్కు వెళ్ళితే సీఐ శివశంకర్ సిబ్బందితో కలిసి యాజమాన్యంతో కుమ్మకై అతనిని స్టేషలోనే నిర్బంధించి పరుష పదజాలంతో దూషించారని బాధితుడు తెలిపాడు. అతని చేత తెల్ల కాగితాలపై బలవంతంగా సంతకాలు తీసుకుని, ఇకపై కళాశాల వైపు వెళ్ళితే నువ్వు చదువుకున్న సర్టిఫికెట్లు పనికి రాకుండా కేసులు కడతామని హెచ్చరించినట్లు బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. మరో కేసులో కనగాల గ్రామానికి చెందిన పాల వ్యాపారిని అకారణంగా రాత్రి 7 గంటలకు పిలిపించి, అర్ధరాత్రి 1:30 వరకు నిర్బంధించారని బాధితుడు తెలిపాడు. ఇతనిని వ్యక్తిగతంగా దూషించి రెండు ఎఫ్ఐఆర్లు సీఆర్పిసి, 195/2023, 198/2023 ఇతనిపై అక్రమంగా నమోదుచేశారు. దీనిపై బాధితుడు సీఐ చర్యలపై ఉన్నతాధికారులకు, మానవహక్కుల కమిషన్కు ఫిర్యాదు చేశారు.బాధితుల తరుపున ప్రశ్నించిన యువ న్యాయవాదికి సైతం పరాభావం తప్పలేదు.ఇదేం న్యాయం అని బాధితుల తరుపున ప్రశ్నించిన యువ న్యాయవాదిపై సదరు ఎస్ఐ, సీఐలు వ్యక్తిగత దూషణలకు పాల్పడి అడ్డొస్తే కాల్చిపడేస్తా అని భయభ్రాంతులకు గురిచేసారని సదరు న్యాయవాది జిల్లా ఉన్నతాధికారులకు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, మానవహక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసినట్లు న్యాయవాది తెలిపారు.

ధనార్జనే ధ్యేయంగా సీఐ శివశంకర్ లీలలు

అర్ధరాత్రి వరకు స్టేషన్లో ఉంచారు. : శివకృష్ణ

రాజకీయ కక్షతో అకారణంగా నాపై తప్పుడు కేసులు నమోదు చేసి అర్ధరాత్రి వరకు స్టేషన్లోనే ఉంచారు. ఓ మహిళ చేత తప్పుడు కేసులు పెట్టించారు. ఈ విషయంపై మానవ హక్కుల సంఘాన్ని, జిల్లా ఎస్పీకి, డీజీపీకి పిర్యాదు చేశా..నాకు న్యాయం జరిగిద్దని ఆశిస్తున్నా.

జీతం ఇప్పించమంటే బెదిరించారు : గోవతోటి సునీల్

24 నెలలుగా నా చేత పని చేయి ంచుకుని జీతం ఇవ్వటంలేదని స్టేషన్కు ఫిర్యాదు చేసేందుకు వెళితే యాజమాన్యంతో కుమ్మక్కై నన్ను బెదిరించారు. మరోసారి నువ్వు కనపడితే నిన్ను ఏ జాబ్ చేసుకునేందుకు అర్హత లేకుండా చేస్తానని పరుష పదజాలంతో మాట్లాడారు. నా సర్టిఫికేట్లు ఇవ్వనని బెదిరించారు. ఈ విషయంపై న్యాయస్థానాన్ని, మానవ హక్కుల కమీషన్ను ఆశ్రయించాను. నాకు న్యాయం చేయండి

సమస్యల పరిష్కారం కోసమే 'జగనన్నకు చెబుదాం'

విశాలాంధ్ర - వేమూరు : ప్రజల అపరిష్కరిత సమస్యల పరిష్కారం కోసమే జగ నన్నకు చెబుదాం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలె క్టర్ రంజిత్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేమూరు మండ ల పరిషత్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. స్పందన కార్యక్రమాల్లో వచ్చే అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జంపని గ్రామం నుంచి అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయి రెండు లక్షల రూపాయలు నగదు కూడా కాలిపోయిందని కాలిన నగదు నోట్లను చూపించి వాటి స్థానంలో కొత్త నోట్లు ఇప్పించాలని కోరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇల్లు కాలిన విషయం ఉన్నతాధికారులకు తెలియచేయనందున గ్రామ వి.ఆర్.ఓను మందలించారు. వివిధ గ్రామాల నుంచి పలు సమస్యలతో కూడిన అర్జీలను కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలుసూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ శ్రీధర్, ప్రత్యేక అధికారి డి.ఆర్డి.ఏ పి.డి అర్జున్ రావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా పనిచేయాలని కలెక్టర్ రంజిత్ భాష సూచించారు. శుక్రవారం వేమూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్య సదుపాయాలు అందుతున్న విధానాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. నూతన భవనాల నిర్మాణం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తి చేసి నూతన భవనాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నూతన భవన్లో పనులు పూర్తయ్యాయని, విద్యుత్కు సంబంధించి కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయవలసి ఉందని, జనరేటర్ సదుపాయం కూడా కల్పించాలని వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించి పంపించాలన్నారు. నూతన భవనాలు 15 రోజుల్లో పనులు పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆయనతోపాటు వైద్యాధికారి ప్రణీత, వైద్యశాల సిబ్బంది ఉన్నారు.

ఆధారాలు చూపకుండా అక్రమ అరెస్టు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఆధారాలు చూపకుండా అక్రమంగా అరెస్ట్ చేసి రిమాండుకు తరలించడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలలో భాగమని తెదేపా యువనేత ఎం.గౌరీ అమర్నాథ్ అన్నారు. అవినీతి జరిగిందని స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో ఆధారాలు చూపకుండా కాలయాపన చేస్తూ జైల్లోనే చంద్రబాబును ఉంచేలా చూస్తున్నారన్నారు. మండలంలోని రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోను,మునిసిపల్ పరిధిలోని బొస్తపాలెంలోనూ స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందించి వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాసిక వీరభద్రయ్య, గజవల్లి శ్రీనివాసరావు, కంకణాల శ్యామ్, ఉసురుపాటి సురేష్, అనపర్తి రత్నబాబు, కౌతరపు జనార్దన్ రావు,వడిలి అమర్,నరాల తిరుపతి రాయుడు,దగ్గుబాటి వెంకట్రావు, పులిపాటి శేఖర్,గోలి శ్రీనివాసరావు, గుంటి మల్లికార్జునరావు, బుర్ర రోశయ్య, ఎస్కే లాల్ అహ్మద్,వడ్లమూడి వెంకటేష్, శింగిరేసు కాళిదాసు, పఠాన్ గౌస్, బోయిన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా ఆధునిక వైద్యసేవలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఉచితంగా ఆధునిక వైద్యసేవలు అందుతున్నాయని నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. నియోజకవర్గంలోని వాడరేవు సచివాలయం 2,అక్కాయపాలెం పరిధులలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి వద్దనే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అవసరమైన వారికి ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రులలో ఆధునిక వైద్య చికిత్సను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు నేతాజీ,రూతమ్మ, ఏ.ఓ కాశీ విశ్వనాథ్, ఆసాది అంకాలరెడ్డి,కావూరి రమణా రెడ్డి, బొడ్డు సుబ్బారావు, జంగిలి వేంకట రామారావు, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడీఏ ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ రైతులు పండించే పంట వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.నీటి పారుదల ఏ.ఈ పవన్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 3000 ఎకరాల్లో వరి పంట వేశారని మరో 2000 ఎకరాల్లో నాట్లు పడే అవకాశం ఉందని తెలిపారు.నర్సాయపాలెం లాకుల నుండి కారంచేడు వరకు కాలువలో ఆరడుగుల నీరు ఉంచేటట్లు అధికారులను కోరాలన్నారు. ఛైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి సమావేశంలో కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెడతామన్నారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారిణి ఐ.సుమతి, డ్రైనేజీ ఏ.ఈ దానియల్, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలపై వామపక్షాల ఆందోళన

విశాలాంధ్ర - రేపల్లె : విద్యుత్ చార్జీలను ఇబ్బడి ముబ్బడిగా పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రజలంతా సమైక్యంగా తిప్పికొట్టాలని వామపక్ష పార్టీల నేతలు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీల భారాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనలో భాగంగా సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) పార్టీల ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో మూడవ రోజు శుక్రవారం ఐలవరం గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) నాయకులు మురుగుడు సత్యనారాయణ,బండారు శ్రీనివాసరావు,మర్రివాడ వెంకటరావులు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తుందని తాజాగా విద్యుత్ స్మార్ట్ మీటర్ల తయారు చేసే కంపెనీ అధాని కంపెనీ ప్రారంభించారని ఇలా విద్యుత్ రంగం మొత్తం అధాని ఇతర బడా కార్పొరేట్ గుప్పెట్లోకి వెళ్లిపోతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం సిపిఐ (ఎంఎల్) నాయకులు గొట్టుముక్కల బాలాజీ, అమీర్, దీపాల సత్యనారాయణ, దొంతు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, జె. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు జగనన్న వరాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కర్లపాలెం : మహిళల ఆర్థిక స్వావలంభనకు సీఎం జగన్ వరాల జల్లు కురిపిస్తున్నారని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణంలో మహిళా స్వావ లంభనకు జగనన్నవరాలజల్లు కార్యక్రామానికి మండలమహిళా సమాఖ్య ఆధ్వర్యంలో యునియన్ బ్యాంకు,సి.జి.జి.బి ,ఇండియన్ బ్యాంకు వారి సౌజన్యముతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ మహిళల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకురావాలని కుటుంబంలో సుస్థిరమైన ఆదాయం రావాలని,స్వతాహాగా సృష్టించుకునే వ్యాపార జీవనోపాధి అవకాశాలకు బ్యాంకు రుణాలు,ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.స్వయం సహాయక సంఘాలలో ఉన్న మన మహిళల ఆర్థిక ఇబ్బందులను పాదయాత్రలో తెలుసుకుని అక్క చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగ ఖాతా ద్వారా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు మురళి,శైలేష్ భగత్ ,రత్నజ్యోతి మండలసమాఖ్య ప్రతినిధులు, బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మెన్ డి.సీతారామిరెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్రెడ్డి, కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు, పేరాల సురేష్, పరమానందకుమార&; నాగేశ్వరరెడ్డి, సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, ఏపీఎం శ్రీనివాసరెడ్డి ,వై.ఎస్.ఆర్.క్రాంతి పదం సిబ్బంది వి.ఓ.ఎ లు మహిళలు పాల్గొన్నారు .

చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలి

విశాలాంధ్ర - బాపట్ల : నందిరాజుతోట గ్రామంలో వేంచేసి ఉన్న గంగా పార్వతి సమేత ఓంకార బ్రహ్మ లింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రువారం తెదేపా నాయకులు కార్యకర్తలు, అభిమా నులు చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలు ఉండాలని గంగా పార్వతీ సమేత ఓంకార బ్రహ్మ లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చివుకుల దుర్గాప్రసాద్,తాతా జయప్రకాష్ నారాయణ,మరీదు వెంకటేశ్వరరావు,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కందుల బాల కోటేశ్వరరావు,జంపని చలమయ్య , కర్రీ మీరయ్య, సింహాద్రి, అంకబాబు, మురారి, వాణి, మేక ఏడుకొండల,అద్దంకి శ్రీను పాల్గొన్నారు.

బాబు ఆరోగ్యంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే

విశాలాంధ్ర - చీరాల : మాజీ ముఖ్యమంత్రి,ప్రతిపక్ష నేత చంద్రబాబు ఆరోగ్యంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని,ఎటువంటి సాక్ష్యాలు లేకుండా కక్ష పూరిత ధోరణితో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని పొన్నూరు మాజీ మునిసిపల్ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత అన్నారు.శుక్రవారం చీరాల లైఫ్ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమలత మాట్లాడుతూ దేశంలోనే సీనియర్ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ని అభివృద్ధి పథంలో నడిపిన చంద్రబాబుని కనీస సాక్ష్యాధారాలు లేకుండా అరెస్ట్ చేసి 73ఏళ్ల వయస్సులో వేధించడం సరికాదన్నారు. ఇప్పటికే చంద్రబాబు ఐదు కేజీల బరువు తగ్గారని మరో రెండు కేజీల బరువు తగ్గితే ఆయన కిడ్నీలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కర్ణ శ్రీనివాసరావు, ఓలుకుల అయ్యప్ప, బండారు విజయ్ కుమార్,కర్పూరపు హేరంభరావు తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరివ్వండి పంటలు ఎండిపోతున్నాయి

విశాలాంధ్ర - రేపల్లె : రైతులకు సాగునీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నా యని తక్షణం సాగునీరు అందించాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సాగునీరు విడుదల కోరుతూ శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ మేరకు ఎప్పుడు పచ్చని పంటలతో సస్యశ్యామలంగా ఉండే కృష్ణా డెల్టా ప్రాంతం వైసీపీ పాలనలో ఎడారిని తలపిస్తోందని ఆరోపించారు.కృష్ణా నదీ జలాల నిర్వహరణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. నిర్వహణకు నోచుకోని సాగునీటి కాలువలతో నీరు పారుదల లేక రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారన్నారు.కాలువలో తూటికాడ, పూడిక తీత పనులు చేపట్టక పోవటంతో చివరి ఆయకట్టుకు నీరందటం లేదన్నారు. దీంతో వేల ఎకరాల ఆయకట్టు పరిస్థితి ప్రశ్నార్థంగా మారిందని వివరించారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

603 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కొల్లూరు : పేద వర్గాల ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 603 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం కొల్లూరు సచివా లయం3 పరిధిలోని బీఎస్ఎఫ్ పాఠశాలలో నిర్వహించిన వైద్య శిభిరంలో బీపీ, షుగర్, కంటి చూపు సమస్యలు, ఇతర అనారోగ్య సమస్యలపై వచ్చిన రోగు లను వైద్యులు పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్యులు ఎస్. సుష్మ, బి. రాజ్కుమార్, మౌనిక, వి. కావ్యతేజ, పావనిలు వైద్య సేవలు అందజేశారు. శిభిరంను వేమూరు మార్కెట్యార్డు చైర్పర్సన్ ఉప్పు శిరీష, కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, బావిరెడ్డి వెంకట్రామయ్య, ఈపూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ సూర్యదేవర రామకృష్ణ, ఎంపీడీఓ ఐ. సత్య నారాయణరావు, పంచాయతీ ఈఓ బి. మల్లిఖార్జున, జేసీఎస్ మండల కన్వినర్ అయిల సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు చిలకా ప్రకాశం, కూచిపూడి మోషే, ఆళ్లమూడి మధు, కరెవరపు జేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు అందుబాటులో బెస్ట్ ఆగ్రోలైఫ్

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : రైతుకు అందుబాటులో బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ కంపెనీ ఎల్లప్పుడూ ఉంటుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలాజీ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని గౌతమ్ గ్రాండ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సారిగా మూడు రకాల రసాయనాలను కలిపి అద్భుతమైన తెగులు మందును రైతుల సమక్షంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతుకు తక్కువ వ్యయంతో రసాయనాలను అందించడం ఎక్కువ దిగుబడి తేవడం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతు లాభాపేక్షలో కంపెనీ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. భవిష్యత్తులో వరి మీద వచ్చే అన్ని రకాల కలుపును ఏక కాలంలో నివారించుటకు ఒక మందును, అలానే అన్ని రకాల పంటలపై వచ్చే అన్ని రకాల కీటకాలను నశింపజేయుటకు రామబాణం లాంటి క్రొత్త మందులను తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మార్కెట్టింగ్ హెడ్ నరసయ్య,రీజనల్ మేనేజర్లు వి.టి.రాయుడు, వి.శ్రీనివాసరావు, ఎం.ఎన్.చారి, మార్కెట్టింగ్ మేనేజర్ మందేష్ బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కూచినపూడి పీ.హెచ్.సీ సూపర్వైజర్ మురళి సూచించారు. మండలంలోని కొత్తపాలెంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ నాగార్జున,డాక్టర్ సాయి దీప్తి, డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ యసోవర్ధన్లు పాల్గొని 425 మంకి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంచడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.జగనన్న సురక్ష వైద్య శిబిరాల్లో అనుభవజ్ఞులైన స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బంది ఆరోగ్యానికి సంబంధించిన వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని, ఇంకా మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా స్పెషలిస్టు వైద్యులకు, ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారని చెప్పారు.సోమవారం అడవులదీవిలోని హై స్కూల్ అవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ఈ అవకాశాన్ని ఆ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. 104, 108 సిబ్బం శ్రీనివాస్, బాజీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డిమాండ్ బ్యాడ్జీలతో విధులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసి పని భారం ఉద్యోగులపై పెంచడం సరికాదని,పనికి సరిపడా ఉద్యోగులను నియమించాలని, ఔట్ సోర్సింగ్ విధానంలో కాకుండా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు బ్యాడ్జీలను ధరించి విధులు నిర్వహించారు.ప్రతి ప్రభుత్వ బ్యాంకులోనూ కనిపించిన ఈ దృశ్యం ఖాతాదారుల కంట పడింది.ఉద్యోగులు మాట్లాడుతూ ఏ.ఐ.బీ.ఈ.ఏ పిలుపు మేరకు తాము బ్యాడ్జీలను ధరించి విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.న్యాయపరమైన తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

ఖబరస్థాన్లో పిచ్చి మొక్కల తొలగింపు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండల పరిధిలోని చందోలు గ్రామంలోని ముస్లింల ఖబరస్థాన్ (మహాప్రస్థానం) ఆవరణలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉండడంతో విష పురుగులు, సర్పాలు చేరుతాయనే ఉద్దేశంతో టీడీపీ మండల కన్వీనర్ అఫ్జల్ స్పందించి తన వంతు సహకారంతో పిచ్చి మొక్కలు తొలగింపునకు శుక్రవారం డ్రోన్ ద్వారా మందును పిచికారీ చేయించారు. అఫ్జల్ ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించినందుకు స్థానిక ముస్లింలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ జాగిలాలు రాక

విశాలాంధ్ర - బాపట్ల : కేసుల ఛేదనలో, నేరస్థులను గుర్తించడంలో జాగిలాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ మంగళగిరి సిటిసిలో 8 నెలల పాటు నిర్వహించిన 21వ బ్యాచ్ కెనైన్ శిక్షణ పూర్తి చేసుకొని రెండు నూతన జాగిలాలు షాడో, బిట్టులు శుక్రవారం పోలీస్ కార్యాలయంకు వచ్చాయి. మిడ్ టర్మ్ పరీక్షలలో ట్రాకర్ విభాగంలో మెడల్ సాధించిన షాడో జాగిలంకు ఎస్పీ మెడల్ వేసి హ్యాండ్లర్ జి.వి.ఎస్.నాగకుమార్కు బహుమతి అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసుల ఛేదనలో, నేరస్థులను, పేలుడు పదార్థాలను గుర్తించడంలో జాగిలాలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. లాబ్రాడర్ రిట్రైవర్ జాతికి చెందిన బిట్టు అనే జాగిలం ఎక్స్ప్లోజివ్ విభాగంలో శిక్షణ పొందిందని, బెల్జియం మలనాయిస్ అనే జాతికి చెందిన షాడో అను జాగిలం ట్రాకింగ్ విభాగంలో శిక్షణ పొందిందన్నారు.జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మథరావు, వెల్ఫేయిర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, అధికారులు, జిల్లా జాగిలాల హ్యాండ్లర్లు పాల్గొన్నారు.